
రాళ్లగుట్టలు

వెళ్లిందాకన గుప్పుమని నవ్వింది మల్లయ్యకు. ఎవర్రా అనుకుంటూ తల త్రిప్పాడు. మల్లమ్మ తన స్నేహితురాండ్రతో దసరావేషాలను చూస్తూవుంది.

పకపక నవ్వుతున్నారు వెల్లమ్మ, ఎల్లమ్మలూ.

మల్లమ్మ తన రెండుచేతులను గంగమ్మ పైన వేసి కిలకిల నవ్వుతుంది. ముందుకూ, వెనక్కూ ఊగుతూ నవ్వుతున్నారు. ఒక్కొక్కరి తల్లోంచి ద్రాక్షగుత్తుల్లాగా మల్లెపూలు వ్రేలాడుతున్నాయి.

"భల్లెవా .... భల్లెవా" అంటూ ఆడిపిస్తున్నాడు, గడ్డాంసాహేబువేషంలోవున్న కంకాళయ్య. ఎలుగ్గొడ్డువేషంలో రసకయ్యున్నాడు. ఒకటి చెపితే ఒకటి చేస్తున్నాడు. ఎగరమంటే దూకుతున్నాడు. దూకమంటే ఎగురుతున్నాడు. పల్టీలు కొట్టమంటే గుంజీళ్ళు, గుంజీళ్ళుపెట్టమంటే .... మధ్యలో ఎలుగ్గొడ్డువేషం ఆడవాళ్లకు సలాములు పెట్టింది. మల్లయ్య కంకాళయ్య, రసకయ్యలను గుర్తించాడు. తన చెలియ, మల్లమ్మను వాళ్ళు ప్రేమిస్తుంటారు. కానీ మల్లమ్మ తననే ప్రేమిస్తుంది. మల్లయ్య ధీమాగా నవ్వుకున్నాడు.

మల్లయ్య ఈల వేసుకుంటూ గంగిరేణి చెట్టుకు నడిచాడు.

ఆ ఈలపాట మల్లమ్మకే అర్థమవుతుంది. మల్లబావ తనతో అదేపాట పాడుతుంటాడు. నవ్వును ఆపివేసింది. నెమ్మదిగా తన స్నేహితురాండ్రను వదలి వెనక్కు వచ్చింది.

ఓరగంటి చూపుతో, చెట్టుకానుకొని ఆ ప్రక్కకు తిరిగి పాడుతున్నాడు.

మల్లి, బావవెనుకగా పోయి రెండుచేతులతో కళ్లుమూసింది.

మల్లయ్య ఆమె చేతివ్రేళ్లను మృదువుగా తాకుతూ "మల్లీ, మల్లీ .... మల్లెమ్మా" అన్నాడు.

"మల్లబావ, మల్లబావా .... మల్లబావయ్యా" అతని చెవిలో అన్నది మల్లమ్మ.

ఇద్దరూ ఎదురెదురుగా పెద్ద బండలమీద కూర్చున్నారు.

"ఏంలెన నవ్వుతుండావు" అన్నాడు మల్లయ్య.

"ఏం, ఎలుగ్గొడ్డువేషం చూడకూడదా" మల్లమ్మ తిరుగుప్రశ్న వేసింది.

"ఇదుగో, ఆ కంకాళయ్య నిన్నెప్పుడో మింగేస్తాడు. లేకుంటే నీకు దణ్ణాలు దసకాలెందుకూ."

"ఏందిబావా నువ్వనేది. నేను నీకేగదంట బావా" అన్నది మల్లి. బావకళ్లల్లోకి సూటిగా చూస్తూ.

మల్లివైపే చూస్తున్న మల్లయ్య, ఆ చూపును తప్పించుకుంటూ గబుక్కున జడ లాగాడు, తుర్రున పారిపొయ్యారు.

కంకాళయ్య కొంతసేపటికి తేరుకొని చూసేసరికి మల్లమ్మ కనిపించలేదు. రసకయ్య చెవిలో ఏదో ఊదాడు. ఇద్దరు తమ ప్రదర్శనను ఆపివేశారు జనమంతా ఒక్కొక్కరుగా ఆ స్థలాన్ని వదిలి వెళ్లారు.

* * *

"మల్లి...మల్లి..." పిచ్చిగా ఎలుగెత్తి కేకేశాడు. రాళ్ళగుట్టలు ప్రతిధ్వనించాయి.

వెన్నెల కురుస్తుంది. చంద్రుని చూచి నక్షత్రాలు భయపడి ప్రకాశింపను మానివేశాయి. చెట్లనీడలు కదులుతున్నాయి.

మల్లి, మల్లయ్యలు సరదాగా కబుర్లు చెప్పుకుంటున్నారు.

"మల్లీ, నాకో ముద్దియ్యవే నిన్ను పెళ్లి చేసుకుంటాను" అన్నాడు మల్లయ్య ముద్దుపెట్టుకొనబోతున్నట్లు ముందుకు వంగాడు.

"ఏంది బావా ఆ పని. పెళ్లిచేసుకుంటే అన్నీ ముద్దులే గదాంట" అంటూ వెనక్కి జరిగింది మల్లమ్మ.

"అయితే సరేగానీ, మల్లీ, నీ పెళ్ళెప్పుడు" గంగరేణిఆకులను తుంచుతూ.

"నీ పెళ్లెప్పుడైతే" ఎదురుప్రశ్న వేసింది కళ్లను వంకరటింకరగా త్రిప్పుతూ.

"నేను పెళ్లిచేసికోను" నవ్వుతూ అన్నాడు.

"అయితే నేనుకూడా చేసుకోను" అన్నది గంటలగలగల నవ్వుతో.

మల్లయ్యకూడా తననవ్వును పెద్దగా కలిపివేశాడు.

దూరంగా మనుషులు మసులుతున్నారు. వెన్నెల నీడలు వాళ్లపై కదులుతున్నాయి.

"నాకు పెళ్లి రేపు" మౌనాన్ని చీల్చుకుంటూ అన్నాడు మల్లయ్య

"నాకూ రేపే" అన్నది పొడుగాటి జడను వ్రేళ్లకు పెనవేస్తూ.

"నిన్నెవడు చేసుకుంటాడు ?"

"మల్లబావ చేసుకుంటాడు" క్రీగంటి చూపుకు నవ్వుపెట్టింది.

"మల్లబావే" అంటూ చేతిని తీసి గభాలున ముద్దుపెట్టుకున్నాడు.

ఒక్కసారి ఒళ్లంతా పులకరించినట్లయింది మల్లమ్మకు.

"పొద్దుపోతంది, పోదాం బావా" అన్నది.

"అయితే ఎందు కొచ్చినావు."

"అందుకే వచ్చాను" చిలిపిగా నవ్వింది.

అది సరే, ఎలాగొచ్చావు ?"

"మెల్లగా అడుగుమీద అడుగేసుకుంటూ ఎల్లమ్మయింటికని నీ దగ్గర కొచ్చాను" రాగం తీస్తూ నిలబడింది.

వెన్నెల నీడల్లో కలిసిపొయ్యారు.

గోరీకాడి నక్కలాగా వీళ్ళ గుట్టంతా దూరాన చెట్లసందులోంచి పొంచి చూస్తున్నాడు కంకాళయ్య. భగ్గుమని మండుతుంది హృదయం. కానీ సమయము రావాలిగా !

* * *

మామిడితోపు పచ్చగావుంది. పూతా పిందెలతో నిండివుంది. కాలవలోని నీళ్ళు జలజలా పోతున్నాయి.

గట్టుమీద మల్లమ్మ నిలబడి కూనిరాగంతో మామిడికొమ్మలు వంచుతూ, పెద్ద పిందెల్ని వెతికి తుంచుతుంది.

కంకాళయ్య మంచి అదుననుకున్నాడు. ఒకకంట ఆమె అడుగుజాడలను వెతుకుతుంటాడు. పిందెల్ని కోస్తున్నట్లు మెల్లగా వచ్చాడు.

"ఎందుకే మల్లీ, నాతో సరిగానే పలకవు?" అంటూ మొదలుబెట్టాడు కంకాళుడు.

"ఇపుడేం అవసరమొచ్చింది" తేళ్ళూ, జెర్రులు ప్రాకినట్లయింది.

"అవునులే నువ్వు ఆ మల్లిగాడితో చేరావు. అంతే నా ముఖమే చూడ్డంలేదు."

"నీ కెందుకు నా సంగతి. మల్లయ్య మంచివాడు. మంచి మనసుంది."

ఆకాశాన్ని అందుకోబోతున్నట్లున్నాడు. చిగురాకులు తుంచుతూ వలపుదృష్టులు ప్రయోగిస్తున్నాడు.

"ఏం మంచిలే. గౌరమ్మను వెంటాడుతూ వుంటాడు. ఎవరితోనంటే వాళ్ళతో తిరగతాడు. నేను నిన్నే నమ్ముకున్నాను" ముందుకు జరుగుతూ, కల్పించిన అబద్ధంతో అన్నాడు.

ఎడ్లను వడివడిగా తోలుకుపోతున్న మల్లయ్య వీళ్ళిద్దర్ని చెట్లమాటుగా చూచాడు.

మల్లమ్మ నమ్మలేదు. "అయినా ఏమోలే" అనుకుంటూ వెనుదిరిగింది.

ఒకమందులకంపెనీ ఏజంటు డాక్టర్ దగ్గరికి వెళ్ళి, మూలుగుతూ ఇలా అన్నాడు: సార్! మేము అమ్ముతున్న ఈ కడుపు నొప్పిమందును, మీదగ్గరికివచ్చే రోగులకు ఉపయోగించవలసినదిగా కోరుతున్నాను."

డాక్టర్: మందు మాట అటుంచండి. మొదట మీ మూలుగుకు కారణమేమిటో చెప్పండి!

ఏజంటు: మరేం లేదు. ఉదయం నుంచీ కడుపునొప్పి బాధతో చచ్చిపోతున్నానండీ!

కె. గోపాలరావు (మద్రాసు)

# రాళ్లగుట్టలు

"నువ్వు 'వూ' అంటే చాలు నాయింటిదానిగా చేసుకుంటా" దిక్కులుచూస్తూ అన్నాడు.

కోపంతో కళ్లెర్రబడ్డాయి. ముఖం చిట్లించింది. మూతి ముడుచుకుంది.

"ఆ సంగతి నువ్వు ఏడవబల్లేదులే" ఒక విసురు విసిరి ముందుకు సాగింది.

దగ్గరగా మనుష్యులెవ్వరు లేరు. అదునంటే అదునే అనుకున్నాడు. ఆత్రుత హెచ్చింది. శరీరం కంపిస్తుంది.

"మల్లి, ఇటు చూడు" అంటూ వెంటాడి గిరుక్కున జడ లాగాడు.

వంప ఫెళ్ళుమంది కంకాళయ్యకు.

ఒంటరిసమయాన్ని ఉపయోగించ ప్రయత్నించాడు. ఆమె రెండుచేతుల్ని పట్టుకుంటూ తనచేతుల్ని నడుముదగ్గరకు పోనిచ్చాడు.

విదిలిస్తుంది మల్లమ్మ. ఆలోచించింది. పెద్దగా కేకేస్తే రచ్చకెక్కాల్సి వస్తుంది. అతని చేతిని పట్టుకొని కసకస కొరకపోయింది. తప్పించుకుంటూ ఆమెచేతుల్ని పట్టుకున్నాడు.

అతనిచేతిని తాకుతున్నట్లు తాకి గభాలున వెనక్కి తోసింది మల్లమ్మ. గట్టుమీదినుండి పిల్ల కాలువలో పడ్డాడు.

మామిడిపిందెలన్నీ అక్కడే పడిపోయాయి. మల్లమ్మ గబగబా పరుగెత్తింది. రాహువునోటినుండి తప్పించుకొన్న చంద్రుడిలా, ఇంటికి.

"ఏమే మల్లా, రొప్పుతూ వచ్చినావు. మామిడి పిందెలేయి." అన్నాడు తండ్రి. "ఎల్లమ్మతో షికార్లు కొట్టొచ్చాను" అంది కంకాళుడి చేష్టల్ని కప్పిపెడుతూ.

*　　　*　　　*

మల్లమ్మ ఒక్కగా ఒక్కకూతురు. తండ్రి ఒక్కడే ముద్దుగా పెంచుతూవచ్చాడు. ఆమె మాట అనే లెక్కచేస్తాడు. ఆ పల్లెలో అరవైకిపైగా గుడిసెలున్నాయి. మల్లమ్మ తన వయసుకాండ్రతో పెద్దగ వ్యవహరిస్తే ... వా రామెమాటను జవదాటరు. అందరూ ఆడుకుంటూ పాడుకుంటుంటారు. వేసవికాలం. పనులెక్కువ లేవు, కారణం—కోతలు అయినాయి.

సూర్యుడు నెత్తిమీదున్నాడు. చెట్లు గుబురుగా వున్నాయి. చెట్లకొమ్మలు నేలకు తగులుతూ వూగుతున్నాయి.

దాగుడుమూత లాడుతున్నారు మల్లమ్మ, మల్లమ్మ స్నేహితురాండ్రు. కొమ్మలెక్కుతూ దూకుతున్నారు.

కొమ్మలు రెపరెప మంటున్నాయి.

నవ్వులు పకపక మంటున్నాయి.

చెంగులు మొలలో దోపారు. కోకకుచ్చిళ్ళను ముందునుంచి వెనక్కులాగి బిగదీశారు. వాళ్ళ సౌకుమార్యమంతా కండలుగట్టి ఉబికినట్లున్నది. వాళ్ళ ఇకఇకలు, పకపకలుతో గుబురుచెట్లు గగ్గోలుమంటున్నాయి.

కొంగజపం చేసుకుంటున్న కంకాళుడికి గుంపు చేపల్లో 'జల్లచేప' కనిపించినట్టయింది. చేతికి ఒకసారు దొరికితే, ఇక తనమాటే గిటు.

దప్పికపేరును తీసి వాళ్ళమధ్య విసిరాడు ఆకసముమీదినుండి గ్రద్ద విడిచినట్లు. మల్లమ్మ, స్నేహితురాండ్రు, తుపాకిదెబ్బకు తప్పించుకున్న పక్షుల్లాగా పారిపోయ్యారు. ధైర్యంగల మల్లమ్మ వెనక్కి తగ్గిచూచింది. కదలకుండా పడి వుంది. ప్రక్కనున్న రాయి వేసింది. కదల్లేదు. తచ్చిన పాముని నిర్ధారణచేసి ఎల్లమ్మ, గంగమ్మలను కేకేసింది.

ఈసరికే కంకాళుడు విషపు నవ్వు నవ్వుతున్నాడు.

"మల్లి, నా పొరపాటు క్షమించవే"

తత్తరపడింది మల్లమ్మ. తీక్షణ చూపులు చూచింది.

యముడులాగా, రాక్షసుడులాగా — కనుపిస్తున్నాడు.

పగపట్టిన పాము బుసలు కొట్టుతున్నాడు.

తడబడుతున్న అడుగులతో, బెదిరిన గొంతుతో ఎల్లమ్మ, గంగమ్మలను మళ్ళీ కేకేసింది.

ప్రళయకాల రుద్రునివలె మల్లమ్మను హాడిసి పట్టుకున్నాడు.

కోపం, భయం — ఆవహించింది. అగ్నిజ్వాలలు దహించివేస్తున్నాయి.

"మల్లి" అంటూ దగ్గరకు తీసుకుంటున్నాడు.

గిలగిల తన్నుకుంటూ, పెనుగులాడుతూ — మళ్ళీ మరోకేక.

మల్లమ్మ చెలియలు కలవరపొయ్యారు.

"దగా.....పాడ........" చేతులను తప్పించుకుంటూనే కేకేసింది.

కంకాళయ్య బెదిరిపోయాడు. ఆమెను విడిపించుకొని పరుగులంకించాలి అనుకున్నాడు.

మట్టిగడ్డలు వీపుమీద దభదభమని పడ్డాయి.

మల్లమ్మ అలిసిపోయి కూర్చుంది. అందరూ చుట్టుమూగారు.

*　　　*　　　*

మల్లమ్మ తన దురవస్థను మల్లయ్యతో చెప్పలేదు. హృదయం భారంగా వుంది. అలంకారానికి ప్రాముఖ్యత నివ్వలేదు. ఆమె తనతో ఎప్పుడూ వుండేటట్లుగానే వుండుటకు చేసే కృత్రిమ ప్రయత్నాన్ని గమనించాడు మల్లయ్య.

అనాటి మామిడితోపులోని సంఘటన గుర్తొచ్చింది.

"ఏందో ఇలే కొత్తగా అగపిస్తున్నావు" మామూలుగా అన్నాడు మల్లయ్య.

"ఏంవుంది కొత్త" రత్నాలనవ్వు వచ్చింది, మల్లమ్మనుంచి.

ఆ నవ్వుతో అనుమానాలకు తావులేకుండా పోయింది.

మల్లమ్మ కంకాళుడి దుష్కార్యములను ఎల్లమ్మ, చెల్లమ్మలతో కట్టుదిట్టం చేసింది. మల్లబావకు కూడా ఆ విషయం తెలియలేదు. దానికెంతో లోపల సంతసించింది.

"ఎన్నిరోజులిలా వూరికే గడపాలి, మల్లబావా" పెళ్ళి జరిగితే కంకాళుడు తనమీదకి రాడని ఆలోచిస్తూ అన్నది. సిగ్గు పుట్టింది.

"నువ్వే యింకా నీ అబ్బకి నచ్చజెప్పుకోవాలి. నే నెప్పుడైనా సరే, ఎప్పుడో సోడమ్మ జాతరకంటె విగా" తనదేమీ తప్పులేనట్లు అన్నాడు.

"చూడు బావా మా అబ్బ నేజెప్పినట్టే వింటాడుగా" అన్నది. గిలిగింతలతో.

*　　　*　　　*

పెళ్ళి వారంరోజులకు కుదిరింది.

కంకాళుడి మనస్సు చివుక్కు మన్నది. అవమానంతో కుంగిపొయ్యాడు. ఓడిపోయినట్లు భావించాడు. ఉన్నట్లుండి పళ్ళు పటపట కొరికాడు. కళ్ళు నీలిగాయి. కంటిరెప్ప లాడాయి, పైకి నిక్కబొడుచుకున్నవి. రోషం పొంగింది. అప్రయత్నంగా అస్పష్టపు మాటలు పలికెను "హాం.. పెళ్ళి....చూస్తా....." అంతు తేల్చాలని పట్టుబట్టాడు. త్రాటి చెట్టు నొక్క గుద్దు గుద్దెను మట్టి దిబ్బను తన్నెను. మీసాలమీదికి వ్రేళ్ళుపోయెను. ఒక్క నీల్గు నీల్గి, కాళ్ళు చేతులు విదివించాడు. రోషపు నవ్వుతో త్రాటిచెట్లు మ్రోగాయి.

*　　　*　　　*

గుడిదగ్గర గుసగుసలు విన్పించాయి మల్లయ్యకు.

"కంకాళయ్య, మల్లమ్మలు ప్రేమించుకున్నారు. అదే మల్లయ్యను పెళ్ళి చేసుకుంటుంది. ఎంత మోసగత్తె."

కళ్ళు తిరిగినట్లైంది. పట్టీ అబద్ధమనుకున్నాడు. తనను మోసం చేస్తుందా అనుకున్నాడు. గుడినుండి వెనుకకు మరలినాడు. రచ్చకాడ కూడా అదే విన్నాడు. "కంకాళయ్య, మల్లమ్మల రహస్య ప్రేమలు."

తన చెవులను తనే నమ్మలేకపోయాడు. కళ్ళ నీళ్ళ పర్యంతమైంది. చమట కారసాగింది. గడగడ వణికాడు. ముందుకు సాగాడు. నడవలేకపోయాడు. మనసు కలత చెందింది. భగ్గుమంటుంది.

కానగచెట్టుకి అనుకున్నాడు.

పిచ్చిపిచ్చి ఆలోచనలు బయలుదేరాయి.

శరీరాన్ని సూదులతో గ్రుచ్చుతున్నట్లుంది.

మల్లమ్మమీద ద్వేషం పొంగింది. బావా అని పిలుస్తూ తనను నమ్మించి తేనె పూసిన కత్తయి కూర్చుంది. మల్లి.......ఎంత నీచానికి పాల్పడింది. చిన్నప్పటినుండి నాదే అనుకుంటున్న మల్లి......

---

ఒక స్నేహితుడు ఇంకొకడితో: అదేమిటయ్యా ఆమందు సీసా పట్టుకొని అలా వణుకుతావ్."

"అదేనయ్యా మరి షేక్ వెల్ బిఫోర్ యూజ్ అని ఉందిగా? ఉపయోగించడానికి ముందు వణకవద్దూ?"

డి. వి. రమణారావు (వాల్తేరు)

---

కాదు రక్కసి తనకు ఆశజూపకుంటె. తనను నీళ్ళలో దిగమని నమ్మించి బురదలో తోసింది. నిజంగా మళ్ళేనా ....నిజంగా తనపాలిటి కాళి, తాటకి. పెళ్ళి రోజు దగ్గరకొస్తుంది. అదుగో. అవిళంబితో.......తన పెళ్ళి. ... .తనా పెళ్ళిచేసు కొనేది. వంచకి.....ధూర్తకి. మోసాల పుట్ట. తన జీవితాన్ని బలిజేయడానికి పూనుకుంది. ఆనాటి కృత్రిమ ప్రయత్నం గుర్తుకొచ్చింది. తను అడిగాడు ఏందో బలే వింతగా వుండావని. అదుగో....... అప్పుడే కప్పివుచ్చింది. తేనెమాట లను నాపైన చల్లింది. భూతం..... బావా అని పిలిచేది తనను మ్రింగడానికి. జడలు విరబోసు కున్న దయ్యం. అదా తన పెళ్ళాం ...తనా చేసు కొనేది లేదు. దాన్ని నరికెయ్యాలి. పాతి పెట్టాలి.

శరీరమంతా చమటతో తడిచిపోయింది. వండ్లు పటపట అదురుతున్నాయి. తల త్రిప్పి వేస్తుంది.

నాడు ...ఆ కంకాళుడు .. దొంగ.... గజదొంగ, కిలాడి తన మల్లిని........ఛీ, నిజంగా వాడే మామిడి తోపులో... ..లేదు. ఆ తేనె పూసిన మల్లి రక్కసి మల్లి. వాడ్ని వల్లో వేసుకుంది. తను ముందే హెచ్చ రించాడు. తనతో మాయమాటలు చెప్పింది తనను ముంచింది. మింగింది. దాన్నా......తను పెళ్ళిచేసు కొనేది. అసంభవం. కనిపిస్తే దాన్ని చీల్చిపారె య్యాలి. దొంగది. దొంగముండ.

తన క్రోధాన్నంతా ఒకేసారి ఒకే అలలో వెళ్ళ గ్రక్కాడు

ఆకాశాన్నంతా నక్షత్రాలు పాలిస్తున్నాయి. రాజులేని రాజ్యంలాగుంది ఆపరిపాలన. చంద్రుని వెతుకుతున్నాయి.

తడబడుతూ, తూలుతూ తిన్నగా యిల్లు చేరుకున్నాడు.

"ఆ పెళ్ళి నాకొద్దు."

అంతే. మారు మాట లేదు.

గుండెలు పగిలినట్లయింది తల్లికి.

"ఏరి కోరి నువు తెచ్చుకున్న మావకూతురే గదంట్రా నీ పెళ్ళాం. మళ్ళీ ఈదరువుకు తిరి గావు" బావురుమన్నది.

ఒక్కమాటలేదు. జవాబు అంతకంటె లేదు. మంచానికి అతుక్కుని పండుకున్నాడు. ఎంత బతి మాలినా—కసిరికొట్టాడు.

ఎప్పటికో నిద్ర పట్టింది.

పంజవేళ......

ఎర్రని కిరణాలు సెలయేటినుండి తప్పించు కొని గట్టుమీద నున్న ఒంటి కొబ్బరిచెట్టు మీదికి ఎగ్రబాకుతున్నాయి. ఆ కిరణాలతో పంత మేసుకున్నట్లు మల్లయ్య ఒక చేతిలో కొడవల్ని పట్టుకొని చెట్టెక్కాడు.

కొబ్బరిమట్ట సాయంతో మొదల్లో కూర్చొని చుట్టూ కలియజూశాడు.

ఆ గట్టున. . . . .

కంకాళుడ్ని పెనవేసుకుంటుంది మల్లమ్మ.

ద్వేషం, రోషం, కోపం—అగ్నిజ్వాలలైనాయి.

అప్రయత్నంగా చేతి కొడవలి కొబ్బరిగెలమీద పడింది.

కుండ పెంకులవలె చిందాయి నీళ్ళు.

కంకాళుడు, మల్లమ్మ ఏకంగా పరుగెత్తు ఒడుదుడుకుల నీళ్ళల్లో గుభాలున పడ్డాడు మల్లయ్య

కుదిపినట్టు మెలకువ వచ్చింది.

ఎప్పుడు ఆరిపోయిందో గూట్లోని గుడ్డిదీపం. చీకటి తాండవం చేస్తోంది.

గుండెలు వేగంగా కొట్టుకున్నాయి. భయం ఆవరించింది. అయోమయం—ఏందో, ఏమిటో— ఏమీతెలియలేదు. అతికష్టంమీద లేచి కూర్చున్నాడు.

"కల్లో కనిపించింది......రక్కసి మల్లి" మెల్లగా గొణిగాడు కొంతకాలానికి.

మనసు ఆరాటపడుతోంది. నిద్ర పట్టలేదు. దుప్పటిని పైన వేసుకున్నాడు. వాకిట్లోకి వచ్చాడు. చీకటి పల్చంగా ఉంది. నల్లపిల్లి కళ్ళు మిలమిల మెరిశాయి దిమ్మెమీద కూర్చున్నాడు.

ఊరికి చివరనుంది మల్లయ్య గుడిసె — ఎడారిలో గుడారంలాగా. తల్లి ఒక్కటే వుంది.

ఆలోచనలతో తల దిమ్మెక్కి పోతుంది.

ఏకాదశి వెన్నెల అప్పుడే చెట్లగుండా వస్తు న్నది ప్రశాంతమంతా నిండి వుంది. ఆ ప్రశాం తాన్ని భంగపరుస్తూ పక్షుల కదలికలు, దూరా న్నుండి నక్కకూతలు వినిపిస్తున్నాయి.

ఆర్తనాదం వినవచ్చింది.

చెవులు రిక్కించి, కనుబొమ్మలు ముడిచి పరి కించి చూశాడు మల్లయ్య.

దూరంగా ఒక దృశ్యం కన్పించింది.

గిలగిల తన్నుకొంటున్న దృశ్యం.

మసక వెన్నెలలోంచి తీవ్రంగా చూశాడు మల్లయ్య

ఒక స్త్రీని బలవంతంగా తీసికొని పోతున్న ట్లున్నారు ఇద్దరు వ్యక్తులు.

నూతనమైన శక్తి మల్లయ్యను ముందుకు లాగింది. దుప్పటిని రెండు భుజాలమీదుగా కప్పు కొన్నాడు. అదృశ్యం అలాగే పోతూ వుంది.

పెద్ద పెద్ద అంగలు వేశాడు.

"మల్లబా . ..బావా......" అసహాయతతో విన్పిం చాయి.

గిలగిల గుంజుకొంటుంది.

మల్లమ్మగొంతును గుర్తుపట్టాడు. నిద్ర మత్తు పూర్తిగా వదలింది.

"ఛీ.....యెదవ మల్లి చావనీ" అనుకున్నాడు.

ఇద్దరు వ్యక్తులను పసికట్టాడు — కంకాళుడు, రసకడు.

తోక త్రొక్కిన త్రాచైనాడు. మల్లమ్మమీది అపనిందను వాళ్ళే వేశారేమో. అవును....ఆ దుర్మా ర్గులే చేసివుంటారు తన మల్లిని తనకు దక్క నీకుండా చేస్తున్నారు. కుట్రపన్నారు. ధూర్తు లైనారు నీచులు. బుసలుకొట్టాడొక్కసారి.

"మల్లి......" అని మార్మోగింది.

ప్రశాంతత మళ్ళీ భగ్నమైంది.

వేగంగా దౌడు తీశాడు. దుప్పటి జారి పోయింది.

అంకుశముతో పొడిచిన ఏనుగువలె ఘీంకరిం చాడు మల్లయ్య.

తెల్లబోయ్యారు—కంకాళయ్య, రసకయ్యలు.

ఒక్క వూపుతో కంకాళుడి ముఖాన్ని గ్రుద్దాడు. వెల్లకిలా పడ్డాడు. రసకయ్య మల్లమ్మ నడుము పట్టుకొని ఈడ్చుకుపోతున్నాడు. మల్లయ్య

మల్లమ్మ స్పృహతప్పి వుంది. చలనం లేదు చినిగిన రైక.....పగిలిపోయిన గాజులు విరబోసిన జుట్టు. మల్లయ్య ఒక్కసారి గమనించాడు.

కంకాళయ్య లేచాడు. రాతికి మోటుకని తల నుంచి రక్తం కారుతుంది. బొడ్డునుంచి కత్తి తీశాడు మూగ వెన్నెట్లో ఒక్క మెరుపుమెరిసింది.

పళ్ళు పటపట కొరికాడు మల్లయ్య. బలంగా రాయి విసిరాడు.

కత్తి " ఖంగు " మంటూ పడింది. కంకా ళయ్య చెయ్యి పూర్తిగా దెబ్బతగిలింది — ఒక్క క్షణంలో జరిగిపోతున్నాయి.

కంకాళయ్యతో తలపడ్డాడు మల్లయ్య.

విరహవేదనను తీర్చుకోవలసిన వెన్నెట్లో ఘోరమైన పెనుగులాట జరుగుతోంది. చం ద్రుడు చూడలేక చూస్తున్నాడు చెట్ల మాటుగా.

మల్లయుద్ధంగా మారింది. చావు బతుకులకు తెగించి ఒకరిపైన ఒకరుపడి, పోరాడుతున్నారు. మల్లయ్యకు మంచి అవకాశం చిక్కింది. ప్రక్క నున్న రాతితో ఈడ్చికొట్టాడు నెత్తురు ఎగ జిమ్మింది. స్పృహ లేకుండా పడిపొయ్యాడు

రసకయ్య మల్లమ్మను ఈడ్చుకుపోతూ వెను దిరిగి చూస్తున్నాడు మదగజంవలె తన వైపే వస్తున్న మల్లయ్యను జూచాడు. గుండెలవిసి పొయ్యాయి. కాళ్ళు గడగడ వణికాయి. "ఎవడి కొచ్చిన ఖర్మ" మెల్లగా గొణిగి మల్లమ్మను ఎత్తి వేశాడు. కాలికొద్దీ పరుగు లంకించాడు


రాతిబండమీదపడ్డ మల్లమ్మ "అమ్మో...." అని కెవ్వున అరిచింది. రక్తం ఎగిరి చిమ్మింది. మడుగైంది. మల్లయ్య ఆమెమీద వ్రాలాడు.

"మల్లి......" అని అరిచాడు. ముఖంలో ముఖం పెట్టాడు.

"మల్లి......మల్లి......" పిచ్చిగా ఎలుగెత్తి కేకేశాడు. రాళ్ళ గుట్టలు ప్రతిధ్వనించాయి. ముఖం మీద చేతులు వేశాడు. "మల్లి" పిలిచాడు. బరు వైన కనురెప్పలు వోరగ తెరిచింది.

"బావా.....మల్లిబావా" అస్పష్టంగా గొణి గింది. కళ్ళు తేలబడ్డాయి. "మల్లి.....మల్లి" అని పిచ్చిగా మళ్ళీ అరిచాడు. రాళ్ళగుట్టలే ప్రతిధ్వనిం చాయి మళ్ళీ.ఆబండలకేతలబద్దలుగా కొట్టుకున్నాడు.

"మల్లి" రాళ్ళగుట్టలు మార్మోగాయి — ఇంకెక్కడి మల్లి... ★



"నిదానమే ప్రధానం. అని నిన్ననేగా, చెప్పింది సార్ ...!...!"

—చి॥ తం. ఎగోని శ్యాంసుందర్ . గుత్తి.